


www.tharanam.net

# తరణం

# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**మంగళవారం** జూలై 16,2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ ఋతువుఆషాఢ మాసం - శుక్ల పక్షం
తిథి: దశమి .రా.8.28వరకు వారం: మంగళవారం(భౌమవాసరే)నక్షత్రం: విశాఖ.రా.2.04 వరకు
యోగం: సాధ్య. ఉ.7.09 వరకు
వర్జ్యం:ఉ.8.29 - 9.21దుర్ముహూర్తము: రా.11.15 - 12.00అమృతకాలం:సా.4.4 7- 6.30
రాహుకాలం:మ.3.00 - 4.30
యమగండ/కేతుకాలం:ఉ.09.00 - 10.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 269 వైఎస్ఆర్/కడప మంగళవారం,16 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 269 YSR/KADAPA Tuesday, 16 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# కేజ్రీవాల్ ఆరోగ్యంపై ఆప్ అసత్య ప్రచారం:

## తిహాడ్ అధికారులు

దిల్లీ: జులై 15 (తరణం బ్యూరో)దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్య పరిస్థితిపై ఆమ్ఆద్మీ పార్టీ చేస్తున్న ఆరోపణలను తిహాడ్ జైలు అధికారులు తీవ్రంగా ఖండించారు.జైలు పరిపాలనా విలువలను దెబ్బ తీయడానికే ఆప్ నేతలు ఇటువంటి అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేజ్రీవాల్ 8.5 కిలోల బరువు తగ్గారని..ఆయన చక్కెర స్థాయిలు ఐదుసార్లు 50 కంటే తక్కువకు పడిపోయాయని ఇటీవల ఆప్ నేతలు పేర్కొన్నారు. జైల్లోనే ఆయనను చంపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై తిహాడ్ యంత్రాంగం సోమవారం స్పందించింది. కేజ్రీవాల్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్ 1న కేజ్రీవాల్‌ను తిహాడ్ జైలుకు తీసుకువచ్చినప్పుడు ఆయన బరువు 65 కిలోలు అని, ఎన్నికల నేపథ్యంలో సుప్రీం బెయిల్ మంజూరుచేసే సమయానికి 65 కిలోలకు పెరిగారని పేర్కొన్నారు. అనంతరం అతడు జైల్లో లొంగిపోయిన సమయంలో ఆయన బరువు 63.5 కిలోలుగా నమోదైందన్నారు. ప్రస్తుతం ఆయన 61.5 కిలోల బరువు ఉన్నారని జైలు అధికారులు వెల్లడించారు.తక్కువ పరిమాణంలో ఆహారం తీసుకోవడం వల్ల కేజ్రీవాల్ బరువు తగ్గినట్లు వైద్యులు పేర్కొన్నారని అధికారులు తెలిపారు. ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారన్నారు. మెడికల్ బోర్డు సలహా మేరకే ఆహారం, చికిత్స అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. కేజ్రీవాల్ ఆరోగ్యం విషయంలో ఆప్ నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని జైలు అధికారులు మండిపడ్డారు.కాగా దిల్లీ మంత్రి అతిశీ, ఆప్ ఎంపీ



సంజయ్‌సింగ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. 'కేజ్రీవాల్ బరువు 8.5 కిలోలు తగ్గారు. నిద్రలో ఆయన చక్కెర స్థాయిలు ఐదుసార్లు 50 కంటే తక్కువకు పడిపోయాయి. మధుమేహులకు ఇది ఆందోళన కలిగించే పరిస్థితి. జైలులో ఉన్నందున సరైన వైద్య సహాయం పొందలేకపోతున్నారు. కేజ్రీవాల్ స్ట్రోక్‌కు గురైనా, మెదడు దెబ్బతిన్నట్లయితే ఎవరు బాధ్యత వహిస్తారు?" అని ప్రశ్నించారు.దీనిపై భాజపా స్పందిస్తూ.. కేజ్రీవాల్‌కు బెయిల్ వచ్చేలా చేయడానికి నిరాధార ఆరోపణలతో ఆప్ కోర్టును తప్పుదోవ పట్టిస్తుందని మండిపడింది.

# కోడికత్తి కేసు.. శ్రీనివాసరావు బెయిల్ రద్దుకు సుప్రీం నిరాకరణ



దిల్లీ: జులై 15 (తరణం బ్యూరో)కోడికత్తి కేసులో నిందితుడు శ్రీనివాసరావు బెయిల్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఏపీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ ఉత్తర్వులపై జోక్యానికి అత్యున్నత న్యాయస్థానం అంగీకరించలేదు.2019 ఎన్నికలకు ముందు విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌పై శ్రీనివాసరావు కోడికత్తితో దాడి చేశాడు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఎన్ఐఏ.. నిందితుడిని అరెస్ట్ చేసింది. సుమారు ఐదేళ్లు జైల్లో ఉన్న శ్రీనివాసరావుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని రద్దు చేయాలంటూ ఎన్ఐఏ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ రద్దుకు నిరాకరించింది.

# నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఫొటో దిగాల్సిన అవసరం లేదు:

## పవన్ కల్యాణ్

మంగళగిరి జులై 15. (తరణం బ్యూరో): వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్డుపైకి రావాలంటే భయమేసే పరిస్థితి ఉండేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ప్రతినిధుల భేటీలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాలంటే భయం. ఇంట్లో వాళ్లపై కూడా దుర్భాషలాడిన పరిస్థితిని చూశాం. పార్లమెంటు సభ్యుడిని బంధించి కొట్టించిన తీరు చూశాం. సుదీర్ఘ అనుభవం, సీఎంగా పనిచేసిన చంద్రబాబును కూడా జైలులో పెట్టారు. అడ్డగోలుగా ఇసుక దోపిడీ, భూ కుంభకోణాలు చేశారు. అందుకే ఐదు కోట్ల మంది ఒక్కటై అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు. నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఆయన పక్కన నిల్చొని ఫొటో దిగాల్సిన అవసరం లేదు. అధికారం కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం చేశాం. జనసేన తీసుకున్న మంత్రి పదవులు కూడా ప్రజలతో నిత్యం సంబంధం ఉన్నవి. మన పార్టీ ఎంపీలు ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడాలి. అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ఎంత సాధించినా తగ్గి ఉండటం అవసరం. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఇలాంటి మెజార్టీ రాలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాతో అన్నారు. వైకాపా వాళ్లు మనకు ప్రత్యర్థులు మాత్రమే, శత్రువులు కాదు. చేతగాక కాదు.. కక్ష సాధింపు చర్యలు ఎవరికీ మంచిది కాదు. వైకాపా చేసిన తప్పులు మనం చేయకూడదు. అలాగని వాళ్లు చేసిన తప్పులు సహించేదిలేదు.. చట్టపరంగా చర్యలు ఉంటాయి.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెబుతాజనసేన తరపున పోటీ చేసిన మొత్తం 21 మందిని గెలిపించారు. పోటీ చేసిన



చోటే కాదు.. చేయని చోట్లా వీర మహిళలు, జనసైనికులు తీవ్రంగా పోరాడారు. బాధ్యతలు మోసే ప్రతిఒక్కరికీ నేను అండగా ఉంటా. జనసైనికులు, వీర మహిళలు నావైపు బలంగా నిలబడ్డారు. ఎలాంటి పదవి ఆశించకుండా పోరాడారు. ఊహించని మెజారిటీతో గెలవడం గొప్ప విషయం. పంచాయతీల్లో బ్లీచింగ్‌కు కూడా డబ్బులు లేవు. ఏడీబీ ద్వారా నిధులు తెచ్చేందుకు మాట్లాడుతున్నాం. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం. నేను ప్రధాని మోదీని ఇప్పటివరకూ ఏం అడగలేదు. ఇప్పుడు రాష్ట్రం కోసం అడుగుతా. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెబుతా. రైల్వే జోన్ ఏర్పాటు గురించి, 25 లక్షల ఉద్యోగాలు కావాలని అడుగుతా" అని పవన్ తెలిపారు.

# ఆదాయానికి మించిన ఆస్తుల కేసు..

## డీకే శివకుమార్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ



దిల్లీ: జులై 15. (తరణం బ్యూరో)కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో తనపై నమోదైన సీబీఐ కేసును కొట్టేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.దీనిపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం వెల్లడించింది. డీకే పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది.2013-18 మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో శివకుమార్ మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో డీకే సంపాదనలో రూ.74 కోట్లు లెక్కకు మించిన ఆదాయం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆయన నివాసం, ఆఫీసుల్లో ఐటీ శాఖ సోదాలు జరిపి కొంత మొత్తాన్ని స్వాధీనం చేసుకుంది. అనంతరం ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ దర్యాప్తు చేపట్టింది. ఈడీ విచారణ ఆధారంగా 2020లో సీబీఐ ఆయనపై కేసు నమోదు చేసింది.రెండు రోజుల పాటు పనిచేయని లిఫ్ట్.. తెరిచి చూస్తే షాక్..!ఈ కేసును సవాల్ చేస్తూ శివకుమార్ గా2021లో కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అప్పట్లో దీనిపై ఉన్నత న్యాయస్థానం కొంతకాలం మధ్యంతర స్టే విధించింది. ఈ క్రమంలోనే సీబీఐ కేసును కొట్టేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను గతేడాది అక్టోబరులో హైకోర్టు కొట్టేసింది. అంతేగాక.. దీనిపై దర్యాప్తు చేసి మూడు నెలల్లోగా నివేదిక అందివ్వాలని సీబీఐని ఆదేశించింది. ఈ తీర్పుపై డీకే సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఆయనకు ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఆయన క్వాష్ పిటిషన్‌ను కోర్టు సోమవారం కొట్టేసింది.

# మళ్లీ జోబైడెన్ తడబాటు... తలపట్టుకొన్న డెమోక్రాట్లు

ఇంటర్నెట్‌డెస్క్: జులై 15. (తరణం బ్యూరో) అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ డెమోక్రాట్లలో టెన్షన్ పెరిగిపోతోంది. ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రసంగంలో తడబాట్లతో నవ్వులపాలవుతున్నామనే భయం వారిని పీడిస్తోంది.తాజాగా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై దాడి నేపథ్యంలో ఆయన జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా కూడా ఆయన తప్పులు మాట్లాడారు. 'తమ విబేధాలను బ్యాలెట్ బాక్సుల్లో పరిష్కరించుకొంటాం' అని చెప్పాల్సి ఉండగా.. 'బ్యాటిల్ బాక్సుల్లో' (యుద్ధపు పెట్టెల్లో) పరిష్కరించుకొంటామన్నారు. బైడెన్ మాట్లాడుతూ.. "అమెరికాలో మా విభేదాల పరిష్కారానికి బ్యాటిల్ బాక్సును నమ్ముతాం. ఇప్పుడు కూడా మేం వాటిని బ్యాటిల్ బాక్సుల్లోనే పరిష్కరించుకొంటాం.. బుల్లెట్లతో కాదు" అని చెప్పడంతో సహాయకులు తలలు పట్టుకొన్నారు. అక్కడ ఆయన బ్యాలెట్ బాక్సులు అని పలకాల్సి ఉంది. నాటో కూటమి దేశాల వార్షిక సదస్సు ముగింపు సందర్భంగా బైడెన్ మీడియాతో మాట్లాడారు. "మీరు అధ్యక్ష రేసు నుంచి వైదొలగితే ట్రంప్‌ను కమలా హ్యారిస్ ఓడించగలరని భావిస్తున్నారా?" అని పాత్రికేయులు ప్రశ్నించారు. దీనికి సమాధానమిస్తూ.. "అధ్యక్షుడిగా పనిచేసే అర్హతలు ఉపాధ్యక్షుడు ట్రంప్‌నకు లేకుంటే నేను అసలు ఆయన్ని ఆ పదవికి ఎంపిక చేసేవాణ్నే కాదు" అని బదులిచ్చారు. పొరపాటున ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అనాల్సింది పోయి ట్రంప్ (%తీబఎజూ%) అనేశారు. ఈ సమావేశానికి ముందు నాటో కూటమి సభ్యదేశాల



ప్రతినిధులకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని బైడెన్ పరిచయం చేశారు. ఆ సమయంలో జెలెన్‌స్కీని ఆహ్వానిస్తూ.. "అధ్యక్షుడు పుతిన్" అని సంబోధించారు. దీంతో సమావేశంలో ఉన్నవారంతా ఒక్కసారిగా నిట్టూర్చారు.

# శ్రీ హజరత్ బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగ ఉత్సవ కమిటి సభ్యుల ప్రమాణస్వీకరం..

## హిందూ, ముస్లిం కలిసిమెలిసి రొట్టెల పండుగ జరుపుకోవాలని..







నెల్లూరు జులై 14(తరణం బ్యూరో )400 ఏళ్ల ఘన చరిత్ర గల రొట్టెల పండుగ కు హాజరయ్యే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు సేవా దృక్పథంతో పనిచేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పి నారాయణ అన్నారు.ఆదివారం ఘన చరిత్ర గల శ్రీ శ్రీ శ్రీ హజరత్ బారా షహీద్ దర్గా ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం వైభవంగా జరిగింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పి నారాయణ, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆనం రామ నారాయణ రెడ్డి సమక్షంలో కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దర్గా అభివృద్ధికి విశేష కృషి చేశామని, మౌలిక వసతులు సమకూర్చడంతో పాటు ఘాట్ పరిసరాలు పరిశుభ్రతకు కృషి చేయడంతో రొట్టెల పండుగకు వచ్చే భక్తులు ఏడాదికేడాది కి పెరుగుతూ వస్తున్నారన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ ముస్లిం సమైక్యతకు తార్కాణంగా అందరం కలిసిమెలిసి జరుపుకునే ఘనమైన పండుగ రొట్టెల పండుగ అని, పవిత్రమైన , ప్రశస్తమైన ప్రార్థన స్థలాల అభివృద్ధిలో అందరం కలసి పనిచేసి భవిష్యత్తు తరాలకు మంచి సాంప్రదాయాలను అందించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు.

# నామినేట్ పదవుల్లో న్యాయం చేస్తాం

## మంత్రి కందుల దుర్గేష్



సిద్ధవటం జూలై 15(తరణం విలేఖరి) రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి నంద్యాల పర్యటనలో భాగంగా ఆదివారం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య ఉమ్మడి కడప జిల్లా మాజీ తెలుగు ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య మంత్రిని కలిసి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎలక్షన్లో కూటమి ప్రభుత్వానికి పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అన్ని విధాలుగా అంకితభావంతో పనిచేసిన వారికి నియోజకవర్గ స్థాయిలో మండల వారీగా నివేదిక తెప్పించుకొని సముచిత న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రి హామీ ఇచ్చినట్టు కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్య నిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర మాజీ మండల ఉపాధ్యక్షులు బాలకృష్ణ బూత్ కమిటీ సభ్యులు శ్రీకాంత్,జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం.

## పాత్రికేయల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తా. ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామీ.

మదనపల్లె జులై 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర అమోఘమని, పాత్రి కేయుల అభివృద్ధి, సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని, త్వరలోనే ప్రెస్ క్లబ్ కొరకు రెండు కుంటలు స్థలం కేటాయిస్తామని, పాత్రికేయుల ఇంటి నిర్మాణాల కోసం స్థలం,15 బస్తాలు సిమెంట్, ఇసుక ఉచితంగా రవాణా చేస్తా మని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామీ ఇచ్చారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు సెక్రటరీ చంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి,దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత్రికేయులందరూ నిరుపేదలేనని, మీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకుంటానన్నారు. సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకమని కావున మదనపల్లె అభివృద్ధికి చేయూత నివ్వాలన్నారు. పాత్రికేయులు ప్రజలకు, ప్రభుత్వానికి వారదులని కితాబుచ్చారు. అన్ని రంగాల్లోను, అన్ని వర్గాలవారిని, చైతన్య పరుస్తూ ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న పాత్రికేయులకు తమవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. గత ఐదేళ్లలో మదనపల్లె పరిసరాల్లో పెద్ద స్థాయిలో భూ కబ్జాలకు జరిగాయిన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న వారిపై కఠినంగా వ్యవ హరిస్తామని హెచ్చరించారు. ఇంకొకరు కబ్జా చేయాలంటే భయపడే విధంగా చేసి ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా పరిరక్షించడమే తన ధ్యేయ మన్నారు.ఈ విషయంలో పాత్రికేయులు సైతం సహకరించి నిజాన్ని నిర్భయంగా ప్రచురించాలని కోరారు. నియోజకవర్గంలో పార్టీలక తీతంగా ప్రతి ఒక్కరి సమస్యలను పారదర్శకంగా పరిశీలించి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్, నాదెళ్ల విద్యాసాగర్,నాగూర్ వలి,




ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు , రమేష్, చంద్ర, సీనియర్ పాత్రికేయులు శ్రీనివాసులు, శివారెడ్డి, శ్రీనివాస గౌడ్, వంశీ, రెడ్డెప్ప, నక్కింటి మోహన్, జిలాని,బాలనాగు,శివప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి, సూర్య శ్రీనివాసులు, ఈశ్వర్ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, గోపాల్, సీతారామ్, కిరణ్, శ్రీనివాస రావు,ఎన్టీవీ ప్రసాద్, మైసూర్ శ్రీనివాసులు, నక్కింటి రవీంద్ర, రామకృష్ణ,అశోక్ కుమార్, రామశేషు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# 60 రోజుల్లో సోమశిల ఆఫ్రాన్ నిర్మాణం పూర్తికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్

## 70 నుంచి 80 కోట్లతో సోమశిల, కండలేరు, తెలుగుగంగ ప్రాజెక్టుల్లో అభివృద్ధి పనులు ప్రతి ఎకరాకు సాగునీరు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు







నెల్లూరు/సోమశిల/కండలేరు, జూలై 15(తరణం బ్యూరో )జిల్లాలోని ప్రతి ఒక్క రైతుకి సాగునీరు అందించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆదివారం మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కురుగొండ్ల రామకృష్ణ, సునీల్ కుమార్,అధికారులతో కలిసి సోమశిల, కండలేరు జలాశయాలను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. తొలుత సోమశిల జలాశయానికి విచ్చేసిన మంత్రులు సోమశిల జలాశయం అతిధి భవనంలో అధికారులతో సోమశిల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై సమీక్ష నిర్వహించారు. ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ ను పరిశీలించారు. అనంతరం 2021లో వరదలకు దెబ్బతిన్న సోమశిల ఆఫ్రాన్ ను పరిశీలించారు. జలాశయం పై భాగంలో డ్యాం పరిస్థితులు, నీటి నిల్వ సామర్థ్యం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మంత్రులకు, ఎమ్మెల్యేలకు వివరించారు. అనంతరం కండలేరు జలాశయాన్ని మంత్రులు పరిశీలించి కండలేరు గెస్ట్ హౌస్ లో సోమశిల, కండలేరు, తెలుగు గంగ ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మూడు ప్రాజెక్టుల్లో చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. వ్యవసాయం తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత రంగమని, ప్రతి రైతుకు మేలు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. అందులో భాగంగానే ఇరిగేషన్ ప్రాజెక్టులను పరిశీలించి అభివృద్ధి పనులను మొదలు పెట్టేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వం సోమశిల జలాశయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, దీంతో రైతులు చాలా నష్టపోయారని చెప్పారు. వరదలకు దెబ్బతిన్న సోమశిల ఆఫ్రాన్ నిర్మాణాన్ని పట్టించుకోకపోవడంతో డ్యామ్ మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని చెప్పారు. కనీసం షట్టర్లు, గేట్లు, రోప్స్ వంటి చిన్న చిన్న మరమ్మత్తులు కూడా చేయలేదన్నారు. కనీసం ఉన్న డ్యామ్ లను కాపాడుకోవాలనే బాధ్యతతో తక్షణమే ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి 60 రోజుల్లో ఆఫ్రాన్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని,సోమశిల జలాశయం వద్ద రోప్స్ మరమ్మత్తులు లేదా రీప్లేస్మెంట్ వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే కండలేరు జలాశయం వద్ద దెబ్బతిన్న మట్టి కట్ట మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. సోమశిల, కండలేరు, తెలుగు గంగ ప్రాజెక్టులకు సంబంధించి మొదటి దశలో అత్యంత ప్రాధాన్యత గల పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. ఎమ్మెల్యేలు, అధికారులు సమన్వయంతో రూపొందించిన ఇరిగేషన్ పనులను రెండో దశలో చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. జిల్లాలో ఈ మూడు ప్రాజెక్టుల పరిధిలో సుమారు 70 నుండి 80 కోట్ల రూపాయలతో మొదటి దశలో ప్రాధాన్యత పనులు చేపట్టేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారని, ముఖ్యమంత్రితో చర్చించి నిధులు మంజూరు చేసి పనులు మొదలు పెడతామని మంత్రి చెప్పారు. సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి చివరి ఎకరాకు వరకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా మంత్రి పేర్కొన్నారు. లస్కర్లకు సంబంధించి లస్కర్లకు సంబంధించి గత ప్రభుత్వం మూడేళ్లుగా జీతాలు చెల్లించడం, ఈ విషయం కూడా సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇరిగేషన్ ఆస్తులను కాపాడుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రాజెక్టులపై ఖర్చు పెట్టే ప్రతి రూపాయి కూడా రైతులకు ఉపయోగపడడమే ప్రధాన ఉద్దేశం గా అధికారులు పనిచేయాలని సూచించారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ..జిల్లాలో త్వరలో మొదలు కానున్న ఖరీఫ్ కు సంబంధించి ఆయకట్టు చివరి ఎకరా వరకు ప్రతి రైతుకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. సాగునీరు ఎక్కడా వృధా కాకుండా చూడాలన్నారు. సోమశిల ఆఫ్రాన్, కండలేరు జలాశయం వద్ద దెబ్బతిన్న మట్టి కట్టడం నిర్మాణ పనులు, సాగునీటి కాలువల పూడికతీత పనులు వెంటనే మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని కోరారు. రాళ్లపాడు జలాశయానికి అవసరమైన నీటిని అందించేందుకు పెండింగ్ పనులు పూర్తి చేయాలని మంత్రి నిమ్మలను కోరారు.మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ అయిపోయిందన్నారు. ప్రధానంగా తన శాఖలో సుమారు రూ. 5వేల కోట్లు ఖాళీ అయ్యాయన్నారు. ఆ రూ. 5వేల కోట్ల రూపాయలు ఉండి ఉంటే...మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు, డ్రైన్లు పూర్తి చేయవచ్చున్నారు. గత మూడేళ్లుగా సోమశిల, కండలేరు డ్యాంలను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖామంత్రితో కలిసి డ్యాంలను సందర్శించామని...త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలియజేశారన్నారు. అలాగే నెల్లూరు సిటీలోని అన్ని ఇరిగేషన్ కాలువల విస్తీర్ణం, ఎంత మేర ఆక్రమణలకు గురయ్యాయో మొదలైన వివరాలను 15 రోజుల్లోగా అందించాలని ఆదేశించినట్లు చెప్పారు ఆదేశించినట్లు చెప్పారు. నెల్లూరు లో భూగర్భ డ్రైనేజీని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, నెల్లూరును స్మార్ట్ సిటీ చేయడమే తమ లక్ష్యం అని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి, కావలి, ఉదయగిరి, కందుకూరు, గూడూరు, సూళ్లూరుపేట శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ, చీఫ్ ఇంజనీర్ డి రామ్ గోపాల్, సోమశిల, కండలేరు, తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ ఈలు బివి రమణారెడ్డి, ఎంవి రమణారెడ్డి, కృష్ణమోహన్, డిఎఫ్ఓ చంద్రశేఖర్, ఆర్డీవో మలోల, తాసిల్దార్ వెంకటస్వామి, ఇంజనీరింగ్ అధికారులు, ఇరిగేషన్ ఏ ఈ తిరుమలయ్య , రాపూరు మండల అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, సైదాపురం మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ రెడ్డి,సీనియర్ నాయకులు తిరుపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# సీనియర్ సిటి జన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ఘనంగా సన్మానం.

**కమ్యూనిటి హాల్, జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం తన బాధ్యత.**

**విశ్రాంత ఉద్యోగుల సహకారం, సూచనలు సమాజానికి అవసరం.**

**ఎమ్మెల్యే షాజహాన్ బాషా.**

మదనపల్లి జులై 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఏపి సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోషి యేషన్ సమావేశం స్థానిక జిఆర్టి హైస్కూల్ నందు రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమయ్య జిల్లా మరియు మదనపల్లి యూనిట్ అధ్యక్షులు ఎన్. ముని గోపాల కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఆదివారం కార్యదర్శి కరుణాకర్, కోశాది కారి ఉస్మాన్ సాహెబ్, గౌరవ అధ్యక్షులు ముని రత్నమయ్య, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్, ఆర్గనైజర్ కృష్ణమూర్తి లు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సమావేశాని కి మదనపల్లి ఏమ్మెల్యే షాజహాన్ బాష ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని దుశ్యాలువ, పూల మాల, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముని గోపాల కృష్ణ స్పందిస్తూ సీనియర్ సీటిజన్స్ కు కంమ్యూనిటి హాల్ నిర్మాణం, మదనపల్లె ను జిల్లా కేంద్రం చేయడం గురించి విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తు సీనియర్ సిటీజన్స్ కు కమ్యూనిటి హాల్ ఏర్పాటు, అలాగే మదనపల్లి ని జిల్లా కేంద్రం చేయడం తన బాధ్యతగా స్వీకరించి అ హామీ లను నెరవేరుస్తా నన్నారు. విశ్రాంత ఉద్యోగుల సహకారం, సూచనలు సమాజానికి ఎంతో అవసరం ఉందన్నారు. అలాగే ప్రశాంతతకు మారు పేరు గా మదనపల్లి ని అభివృద్ధి చేస్తామన్నారు. గౌరవ అధ్యక్షులు ముని రత్నమయ్య మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను గౌరవించే వ్యక్తి ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కావడం నియోజకవర్గం ప్రజల అదృష్టం అన్నారు. ప్రతి పౌరుడు సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపే వ్యక్తిగా సీనియర్ సిటిజన్స్ గౌరవిస్తూ ఆహ్వానించిన వెంటనే కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకి






కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ఈ సమావేశానికి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజ నేయులు, దారం అనిత, హరిప్రసాద్ , రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ రాయల్, బీజేపీ కార్యదర్శి ఆకుల కృష్ణ మూర్తి, కాపు నాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజనేయ కుమార్, ప్రొఫసర్ శ్రీనివాసులు, గొల్ల పూడి తిరుపతిరావు, ధనలక్ష్మి, పూర్ణిమ, లైబ్రెరియన్ వసంత కుమారి లు హాజరు కావడం జరిగింది. అనంతరం ప్లాస్టిక్ బ్యాగులు వద్దు, పేపర్ బ్యాగ్స్ ముద్దు అనే నినాదాలు చేస్తు ఎమ్మెల్యే చేతులు మీదుగా పేపర్ బాగ్స్ అందరికి పంపిణి చేశారు. అదే విధంగా పరందామ గౌడ స్థానిక జిఆర్టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలకు స్కూల్ విద్యార్థులకు స్కూల్ బాగ్స్ ను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర పెన్షన్స్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, తిమ్మయ్య,శివ ప్రసాద్, మక్బూల్ బాష, రామ చంద్రయ్య, కృష్ణకుమార్, నాగరాజు, కృష్ణ మూర్తి, పలువురు విశ్రాంత ఉద్యోగులు, తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమరావతమ్మను పరామర్శించిన బి జె పి నాయకులు



కడప, చిన్న చౌక్, జులై -15-(తరణం విలేఖరి)ఈరోజు కడపఅసెంబ్లీ 25వ డివిజన్ నందు, పేగు, లివర్ క్యాన్సర్ తో (4 వ స్టేజ్ )బాధపడుతున్న కడప ఆకులవీధికి చెందిన వృద్ధమహిళ అమరావతమ్మ ను (83) బిజెపి మహిళామోర్చా జిల్లాఅధ్యక్షురాలు శోభా భాయ్,మండల అధ్యక్షులు మజ్జారి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి అంబిక, మండల అధ్యక్షులు నారాయణమ్మలు, పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అమరావతమ్మ మాట్లాడుతూ క్యాన్సర్ 4వ స్టేజ్ కి మందులఖర్చు ఎక్కువగా అవుతున్నదని, తనకు ఇంత ఖరీదైన చికిత్సచేయించుకునే ఆర్థిక స్తోమతలేదని తెలిపారు. అంతేకాకుండా ఇప్పుడొస్తున్న పింఛను సరిపోవడం లేదని, రాష్ట్ర ప్రభుత్వంనుండి పింఛను పెంచి ఇప్పించండని ఆమె అర్జీద్వారా వేడుకోవడం జరిగింది.

# నిరాడంబరంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిది గుత్తి కొండ త్యాగ రాజు జన్మదిన వేడుకలు.

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన గ్రీన్ హార్ట్ సంస్థ, పద్మశాలి సంఘంసభ్యులు, పార్టీ నాయకులు.**

మదనపల్లి జులై 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నిరాడంబరంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిది గుత్తి కొండ త్యాగ రాజు జన్మదిన వేడుకలు జరిగాయి. ఆదివారం రాత్రి స్థానిక ఎన్ 95 న్యూస్ కార్యాలయం నందు గ్రీన్ హార్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు, పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు, గ్రీన్ హార్ట్ సంస్థ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి త్యాగరాజు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా దుశ్యాలువ, పూల మాల, పుష్ప గుచ్చాలు అందించి సన్మానించారు. దేవ దేవుడి ఆశీస్సులతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయు రారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని దైవాన్ని వేడుకున్నారు. గుత్తి కొండ త్యాగ రాజు పుట్టినరోజు వేడుకలకు శ్రేయోభి లాషులు, అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు నడుమ పండుగ వాతావరణం లో నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో గ్రీన్ హార్ట్ సంస్థ సభ్యులు కోనా భాస్కర్, యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి, బొమ్మి శెట్టి పురుషోత్తం, డాన్స్ రెడ్డెన్న, మల్లి కార్జున నాయుడు, రామకృష్ణ, నాగరాజు, సురేష్, అదెప్ప, నాగేంద్ర నాయక్, కట్టా లక్ష్మి నారాయణ, నక్కింటి మోహన్, టిడిపి అన్నమయ్య జిల్లా బిసి సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి విజయమ్మ, మనిగే భాస్కర్ నాయుడు, బొగ్గ భాస్కర్, పద్మ శాలి సంఘం గుత్తి రాజ, గుత్తి శ్రీరాములు, నరహరి, మురళి, శంకర్ నారాయణ, సురేష్, రెడ్డెప్ప, రెడ్డి శేఖర్, ఈశ్వర్ లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గుత్తి కొండ త్యాగ రాజు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ



భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. పార్టీ లో, ప్రజల్లో అయనకు గుర్తింపు, గౌరవం తో పాటు అందరి ఆధరాభి మానాలను చురగోనాలన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల్లో మమేకం కావడం తో పాటు అందరికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.

# కదిరి ప్రభాకర్పై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

**-వారిపై ఎస్సీ, ఎస్టీ, 307 కేసులు నమోదుచేయాలి.**

**-మెరుగైన వైద్యం అందించేందుకు జిల్లా ఉన్నతాధికారులు శ్రద్ధతీసుకోవాలి.**

**-కడప రిమ్స్ లో బాధితుని పరామర్శించిన సిపిఎం జిల్లా ప్రతినిధి బృందం.**



కడప, చిన్న చౌక్, జులై-15-(తరణం విలేఖరి)-కడపజిల్లా ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు గ్రామంలో కుల అహంకారంతో కదిరి ప్రభాకర్ అను వ్యక్తిపై వేడి వేడి ఆయిల్ తో దాడిచేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ, 307, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం కడప రిమ్స్ హాస్పిటల్ నందు దాడికిగురైన కదిరి ప్రభాకర్ ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ మాల కులానికి చెందినవ్యక్తి కదిరి ప్రభాకర్ పై 12 -7 -2024 శుక్రవారం సాయంత్రం ఏడుగంటల ప్రాంతంలో పక్కఊరిలో తనబంధువు ఒకరు చనిపోగా అంతక్రియలకు వెళ్ళి తిరిగి వస్తుండగా, ఇతను ఉదయం నుంచి అన్నం తినకపోవడంతో కొద్దిగా కళ్ళు తిరిగినట్టు ఉండడంతో పెన్నపేరూరులోని చిన్నప్ప గారి గజ్జల వెంకటసుబ్బారెడ్డి తండ్రి లక్ష్మీనారాయణరెడ్డి ఇంటి దగ్గరకు రాగానే అక్కడవున్న అరుగుపైన పడుకోగా ఎదురుగా ఉండే కిరాణా షాపు చిన్నప్ప గారి గజ్జల వెంకటసుబ్బారెడ్డి కర్ర తీసుకొనివచ్చి పడుకొని ఉన్న అతనిని కర్రతో కొట్టి కంటిపై గాయపరచి ఏరా మాల లంజాకొడకా మా ఎదురుగా అరుగుపై పడుకుంటావా అని తిడుతూ కళాయిలో కాగుతున్న వేడి వేడి నూనె అతనిపైన పోసి గాయపరచడం చాలా దుర్మార్గకరమైన విషయమని ఆయన తెలిపారు.తన భార్య అయినటువంటి సుబ్బమ్మవచ్చి అతనిని తీసుకుపోగా అతను ఒళ్లంతా మంటగాఉంది అనడంతో ఆమె చొక్కావిప్పి చూడగా చిన్నచిన్న బొబ్బులు కనిపించాయని,ఆ టైంలో ఆటో దొరక్కపోగా ఉదయం 5 గంటలకు మంట మంట అని ఏడవడంతో,తన భార్య లేచి చూడగా ఒళ్లంతా పెద్ద పెద్ద బొబ్బలు లేచి ఉన్నాయని, హుటాహుటిన రిమ్స్ హాస్పిటల్ కు రావడం జరిగిందని,డాక్టర్ కు జరిగినవిషయం చెప్పడంతో డాక్టర్ ట్రీట్మెంట్ మొదలు పెట్టాడని ఇప్పుడే ఏం చెప్పలేము అన్నాడని మెరుగైన వైద్యం కోసం ఏలూరుకు పొమ్మని డాక్టర్ సూచించారని చెప్తున్నారని, జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ ఖర్చులతోనే అతనికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఒక ఎస్సి వ్యక్తిపైన ఈ కాలంలో కూడా ఇలాదాడులు జరగడం ఎస్సీ కుల సంఘాలు, మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయని గాయపరిచిన వారిని వెంటనే అరెస్టుచేసి అతనికి శిక్షపడేలాగా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో దళిత సంఘాలను, ప్రజాసంఘాలను కలుపుకొని ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. ఈ పర్యటన కార్యక్రమంలో సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, ఒంటిమిట్ట మండలం సిపిఎం కార్యదర్శి కోనేటి నరసయ్య, సిద్ధవటం మండల కార్యదర్శి సురేష్ తో తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళ కుటుంబ పోషణకు చేయూత.

**కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్.**

**సురేష్ సేవా స్ఫూర్తి ని కొనియాడిన వన్ టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్.**

మదనపల్లి జులై 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళ కుటుంబ పోషణకు చేయూత ను అందించాడు కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్. సురేష్. సోమవారం మదనపల్లె పట్టణం కోటబడి వద్ద నిరుపేద మహిళకు చిన్నపాటి చిల్లర దుకాణం ఏర్పాటు చేయించడం పైన వన్ టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్, టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ రామమూర్తి, లెక్చరర్ శ్రీనివాసులు, కరాటే విద్యార్థుల, తల్లిదండ్రులు ఏ.ఆర్.సురేష్ సేవా స్ఫూర్తి ని అభినందించారు. అయన ను ఆదర్శంగా తీసుకోవాలని కొని యాడారు. ఈ సందర్భంగా పేద మహిళ ఈశ్వరమ్మ తన కుటుంబ పోషణ కోసం ఏర్పాటు చేసిన చిల్లర దుకాణాన్ని సురేష్ మాస్టర్, చిన్నారి కరాటే విద్యార్థి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద విశ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన పి. ఈశ్వరమ్మ (55) జీవనోపాధి కి గాను డాక్టర్ ఏ.ఆర్ సురేష్ అండగా నిలవడం గొప్ప విషయం అన్నారు. తనకు వున్నంతలో పేదల అభివృద్ధి కి పాటు పడాలానే ఆలోచన కలిగిన వ్యక్తి కరాటే సురేష్ అన్నారు. నేను అనే ఆలోచన ను వీడి మరొక్కరికి సహాయ పదాలనే ఆశయం తో సురేష్ మాస్టర్ చేస్తున్న కార్యక్రమాలు అందరికి ఆదర్శమని కొనియాడారు. టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ రామమూర్తి మాట్లాడుతూ కోటవీధి నందు పూలు అమ్మకొని జీవనం కోన సాగిస్తూ కుటుంబాన్ని నెట్టు కొస్తున్న ఈశ్వరమ్మ కి అండగా నిలబడి ఆమెకు




రోజు వారి ఆదాయం వచ్చే విధంగా సరుకులు తీసిచ్చి వద్ద చిన్నపాటి చిల్లర అంగడి ఏర్పాటు చేయించడం అభినందన నియం అన్నారు. డాక్టర్ ఏ.ఆర్. సురేష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నమ్మకంతో గత 33 సంవత్సరాలగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలకు సేవ చేయడం లోనే సంతృప్తి దాగివుందని సామాజిక బాధ్యతగా తన వంతు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కరాటే క్లబ్ కార్యదర్శి ఎం మణి సాయి, ఇన్స్పెక్టర్ టి మహేశ్వర్, మిస్బా, బ్లాక్ బెల్ట్స్ ముజీబ్, కరాటే ఇన్స్ట్రక్టర్లు, కరాటే విద్యార్థులు తల్లిదండ్రులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

16.07_Thur-Tharanam 1-8.qxd 7/15/2024 6:49 PM Page 4



# జిల్లాలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టండి..

### ప్రజా సమస్యల వేగవంతంగా పరిష్కరించండి..
### కలెక్టర్ ఆనంద్






నెల్లూరు జూలై 15(తరణం బ్యూరో )జిల్లాలో ప్రజా సమస్యలు వేగవంతం గా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధికారులు సూక్ష్మ స్థాయిలో పరిశీలించాలని చెప్పారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈరోజు 217 అర్జీలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, జిల్లాపరిషత్ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సి పి ఓ ఎస్.రాజు డిపిఓ సుస్మిత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సాంబశి వారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరమణ, జిల్లా మేనేజర్ లక్ష్మీ నరసింహారావు,జిల్లా బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు 95 శాతం పనులన్నీ పూర్తి

### భక్తుల సౌకర్యార్థం అన్నీ వసతులు కల్పన
### కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేదే..
### . రొట్టెలపండుగ
### రాబోయే 5 ఏళ్లలో దర్గాను ఇంకా అభివృద్ధి చేస్తాం.
### పురపాలక శాఖ మంత్రి నారాయణ




నెల్లూరు జూలై 15(తరణం బ్యూరో )నెల్లూరు కలెక్టరేట్లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ... రొట్టెలపండుగ నిర్వహణపై కలెక్టర్ ఆనంద్తో పాటు అన్నీ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఈ నెల 17వ తేదీ నుంచి వారం రోజుల పాటు నిర్వహించే రొట్టెలపండుగ ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. అధికారులు నిరంతర పర్యవేక్షణలో రొట్టెలపండుగను విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ..భక్తిశ్రద్ధలతో నిండుకున్న నెల్లూరులోని బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ గురించి ప్రపంచవ్యాప్తంగా అందరికి సుపరిచితమేనన్నారు. 17వ తేదీ నుంచి సుమారు వారం రోజుల పాటు రొట్టెల పండుగ కనీవినీ ఎగురని రీతిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఈ పండుగను దాదాపుగా 20 లక్షల మందికి పైబడి బారాషహీద్ దర్గా సందర్శనకు విచ్చేస్తారని చెప్పారు. కులమతాలకతీతంగా అందరు విచ్చేసి స్వర్ణాల చెరువులో కోరిన కోర్కెలు తీరేందుకు రొట్టెలు పట్టుకోవడం... తర్వాత సంవత్సరంలో వచ్చి కోరిన కోర్కె తీరిన అనంతరం మళ్లీ రొట్టెలు వదలడం గత 400 సంవత్సరాలకు పైబడి నుండి ఎంతో భక్తిశ్రద్ధలతో జరుగుతుందన్నారు. ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతుందంటే అది వారి నమ్మకమని చెప్పారు. 2014 నుంచి 2019 వరకు తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. 2014 ఏడాదికి ముందు అధ్వానంగా ఉన్న స్థితిలో నుండి అప్పుడు మేయర్గా ఉన్న అబ్దుల్ అజీజ్ చొరవతో బారాషహీద్ దర్గాను ఎంతో డెవలప్మెంట్ చేసినట్లు చెప్పారు. దర్గాలో శాశ్వితంగా మరుగుదొడ్ల ఏర్పాట్లు, వసతుల కల్పన ఆ సమయంలోనే చేపట్టామన్నారు. దీంతో రొట్టెల పండుగ సమయంలో భక్తుల సంఖ్య అనూహ్యం పెరుగుతూ వస్తుందని నారాయణ తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగ నిర్వహణపై అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. వచ్చే భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా సంపూర్ణ చర్యలు తీసుకుంటున్నామని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య శిబిరాలు, ఎలక్ట్రిసిటీ, ఫైర్ అధికారుల పర్యవేక్షణ, దివ్యాంగుల సౌలభ్యంగా ఏర్పాట్లు, స్వచ్ఛంధసంస్థల వారు భోజనాలు ఏర్పాటు చేస్తే వారికి వసతుల కల్పన, తదితర అంశాలపై కలెక్టర్తో పాటు అన్నీ శాఖల అధికారులతో మాట్లాడినట్లు మంత్రి నారాయణ తెలియజేశారు. బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు సంబంధించి 95 శాతం మేర పనులన్నీ పూర్తయ్యాయని, మిగిలిన 5 శాతం కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. రొట్టెలపండుగ నిర్వహణపై మంత్రి నారాయణ... అన్నీ శాఖల అధికారులతో సమీక్షించారని తెలిపారు. వచ్చే భక్తులకు అన్నీ వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకెళుతున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. రొట్టెల పండుగకు వచ్చే భక్తులు సురక్షితంగా వచ్చి... క్షేమంగా ఇంటికి చేరాలని ఆకాంక్షిస్తున్నట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, అన్నీ శాఖల అధికారులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# మహాజన నేత మందకృష్ణ మాదిగ ప్రొద్దుటూరు రాక



బ్రహ్మంగారి మఠం, జూలై 15(తరణం విలేఖరి) : మహాజన నేత మందకృష్ణ మాదిగ ప్రొద్దుటూరు పట్టణానికి బుధవారం రానున్నట్లు బ్రహ్మంగారి మఠం మండల యం.ఆర్.పి.యస్. అధ్యక్షులు యర్రంపల్లె జ్ఞానేశ్వర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాలోని యం.ఆర్.పి.యస్. నాయకులతో ఉద్యమ కార్యచరణ, భవిష్యత్తు ప్రణాళిక పై చర్చించనున్నట్లు తెలిపారు. కావున రాష్ట్ర, జిల్లా స్థాయి, మండల స్థాయి యం.ఆర్.పి.యస్. అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# టొమోటో మార్కెట్ లో రైతులకు నష్టం కలిగిస్తున్న విదానాలు మార్చాలి.

### జాక్ పాట్, పది శాతం కమీషనర్,క్రెట్స్ బాడుగ పై రైతులు తీవ్ర అసంతృప్తి.
### మార్కెట్ యార్డ్ లో నిత్యం ట్రాఫిక్ జామ్ అవు తుండటం పై ఎమ్మెల్యే అగ్రహం.




మదనపల్లి జులై 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆసియా ఖండం లోనే టొమోటో ల ఎగుమతుల్లో అగ్ర స్థానం లో ఉన్న మదనపల్లి టొమోటో మార్కెట్ యార్డ్ లో కొనసాగుతున్న విధానాలపై టొమోటో సాగు రైతులు గళం విప్పారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు రైతులు, కమిషన్ ఎజెంట్లు, వ్యాపారస్తులు లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, మార్కెటింగ్ ఏడియం తుల్లూరి త్యాగ రాజు, మార్కెట్ కార్యదర్శి అబిలాష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ముఖ్యం గా మార్కెట్ లో పది శాతం కమిషన్, జాక్ పాట్ విధానం, క్రెట్స్ కు బాడుగ, అన్ లోడింగ్ బాడుగ తో పాటు గ్రేడింగ్ కూలీలు, క్రెట్స్ పైన ఎత్తులు పెట్టడం మొదలు కొని పాడిన వేలం పాట మొత్తం లోను బిల్లు వేసిన తరువాత కొంత మొత్తం కోత విధించే విధానాల వలన రైతులు చాలా నష్ట పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తు వీటికి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే దృష్టి కి తీసుకు వచ్చారు. రైతులు ఈ అంశాలు పైన కమీషన్ ఏజెంట్లు ను ప్రశ్నిస్తై ధరలు తగ్గించి నష్టం కలిగించడం కొనసాగుతూ వస్తోందని పేర్కొన్నారు. వీటిపై కమీషన్ ఎజెంట్లు స్పందిస్తూ రైతులు వారి సొంత క్రెట్స్ లో టొమోటో లు తీసుకు వస్తే దానికి బాడుగ తీసుకోమని చెప్పారు. వేలం పాడే సమయం పైన, క్రెట్స్ ఒక దానిపై మరొక్కటి నాలుగు వరసలు పేర్చడం పైన వ్యాపారులు, రైతులు, కమిషన్ ఎజెంట్లు కలసి చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. అయితే తరచుగా ట్రాఫిక్ జామ్ అవుతువుండటం పైన రైతులు, కమీషన్ ఏజెంట్లు సమన్వయం తో సమస్య లేకుండా చూసు కోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇది తిరిగి పునరావృతం కాకూడదని ఆదేశించారు. అలాగే రైతులు రాత్రి సమయం లో నిద్ర పోవడానికి ఏర్పాటు చేసిన రెస్ట్ హౌస్ లో ఏసి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. యార్డ్ లో నుండి బయటకు వాహనాలు వెళ్ళడానికి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు పైన పరిశీలిస్తా మన్నారు. ఈ సమావేశం లో మండీల కమిషన్ ఎజెంట్లు, రైతులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఇంద్రజాల పోటీలలో ఫ్యూచర్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభ



రాజంపేట. జూలై 15 (తరణం ప్రతినిధి)గుంటూరు లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఇంద్రజాల పోటీలలో ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల విద్యార్థులు అశేష ప్రతిభ చూపి జూనియర్ విభాగంలో రెండవ బహుమతి యస్.అబ్దుల్లా, మూడవ బహుమతి సి.యస్వంత్ లు సాధించడం జరిగిందని పాఠశాల కరెస్పాండంట్ నంద కిషోర్ గౌడ్ తెలిపారు. తమ పాఠశాల నుంచి 11 మంది విద్యార్థులు పాల్గొనగా మిగిలిన 9 మంది విద్యార్థులు అశేష ప్రతిభ చూపి ప్రోత్సాహక బహుమతులు పొందారని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ జడ్జిలు మాట్లాడుతూ పాఠశాలలో ఈ విధంగా శిక్షణ అందించి పోటీలకు తీసుకువస్తున్న ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల యాజమాన్యం నంద కిషోర్ మరియు శిక్షకులు జాదురత్న అవార్డు గ్రహీత యు.పి రాయుడు అభినందనీయులు అని కొనియాడారని, ముఖ్యంగా జూనియర్ విభాగంలో ఇంత చిన్న వయసు కలిగిన వారు పెద్ద వారితో పోటీ పడడం స్ఫూర్తి నిచ్చినదని తెలిపారు. కరస్పాండెంట్ నంద కిషోర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యు.పి రాయుడుకు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ద్వారా ప్రోత్సాహం అందించి ఇటువంటి పోటీలు రాజంపేటలో కూడా నిర్వహిస్తామని తెలిపారు. వై.జ్యోతిష్ మరియు మహమ్మద్ ఇబ్రాహీం లు చక్కటి ప్రతిభ కనబరిచారని, లతీశ్వర్, ఫుజైల్, మేధాన్ష్, రైయాన్, ఫైజాన్, హేమంత్, యాకూబ్ లు పోటీలలో పాల్గొన్నారని తెలిపారు.

# నిరుద్యోగ భృతి పథకం యువతకు ఆధారం

### - మండపం పల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష



ఒంటిమిట్ట జూలై 15 తరణం విలేఖరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించడానికి ఏపీ ముఖ్యమంత్రి యువ నేస్తం పథకాన్ని ప్రారంభించడానికి అన్ని కార్యక్రమాలు చేయబడుతున్నారని మండపం పల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష అన్నారు. ఆయన సోమవారం మండపం పల్లి లో మాట్లాడుతూ ఈ పథకం కింద, అర్హత ఉన్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించబడుతుందన్నారు. : 22 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. విద్యార్హతలు: కనీసం ఇంటర్మీడియట్ (12%ష్ట్ర%) లేదా డిప్లొమా లేదా ఎవరైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పొంది ఉండాలని తెలిపారు. రాష్ట్ర పౌరులు: అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరుడై ఉండాలన్నారు. ఇతర మార్గాల్లో ఆదాయం: అభ్యర్థికి ఇతర మార్గాల్లో నెలకు రూ. 10,000 కన్నా ఎక్కువ ఆదాయం లేకుండా ఉండాలన్నారు. భూమి పరిమాణం: అభ్యర్థి కుటుంబం పట్టణ ప్రాంతంలో 1500 చదరపు అడుగుల స్థలం లేదా గ్రామీణ ప్రాంతంలో 5 ఎకరాల కంటే తక్కువ వ్యవసాయ భూమి కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం లేకుండా

ఉండాలని,అభ్యర్థి లేదా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగం లేదా పెన్షన్ పొందేవారు కాకుండా ఉండాలన్నారు. ఇతర పథకాలు: అభ్యర్థి మరే ఇతర ప్రభుత్వ నిరుద్యోగ భృతి పథకం నుండి లబ్ధిపొందకూడదన్నారు. ఆధార్ కార్డు:గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్: ఇంటర్మీడియట్ లేదా డిప్లొమా లేదా డిగ్రీ సర్టిఫికేట్స్. అడ్రస్ ప్రూఫ్:రేషన్ కార్డు, ఓటర్, లేదా ఏదైనా ప్రభుత్వం జారీ చేసిన చిరునామా ప్రూఫ్.బ్యాంక్ ఖాతా వివరాలు: బ్యాంక్ పాస్బుక్ కాపీ. బీ.పి.ఎల్. (బ్లో పావర్టీ లైన్) రేషన్ కార్డు:కుటుంబ ఆదాయ సమాచారం డాక్యుమెంట్స్ ఉండాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నిరుద్యోగుల తరఫున సెక్రటేరియట్ ముట్టడికి బయలుదేరుతున్నరాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ని హౌస్ అరెస్ట్ చేసి చందానగర్ పిఎస్ తరలింపు





శేరిలింగంపల్లి, జూలై 15 (తరణం ప్రతినిధి):నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో భాగంగా తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ ముట్టడి చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలు దేరుతున్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ని చందానగర్ పోలీసులు అడ్డుకొని హౌస్ అరెస్ట్ చేసి చందానగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేస్తుంటే నాయకులను ఎక్కడికక్కడే అరెస్టులు చేస్తూ ధర్మమైన ఉద్యమాన్ని అడ్డుకోవడం తగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ కులగణన చేయాలని, అలాగే పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధర్నాను ఇలా అడ్డుకోవడం తగదని అన్నారు. ఏది ఏమైనా సెక్రటేరియట్ ముట్టడిని ఎవరు ఆపలేరని అన్నారు. సమస్యల పరిష్కారం జరిగే వరకు పోరాటం ఆగదని అన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే వేముల కుర్తి మహాదేవుడు భక్తుల అన్నదానాలు

ఖానాపూర్ జులై 15(తరణం బ్యూరో ) కోరిన కోర్కెలు తీర్చే మహాదేవుడిగా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో గల ప్రతి సోమవారం భక్తులతో శివాలయం కిటకిటలాడుతోంది నాలుగు వందల సంవత్సరాల క్రితం పూర్తిగా బండ రాతితో శివ పంచాయితీ యంత్ర యుక్తంగా పవిత్ర గోదావరి నది సమీపాన వెలసిన గర్భగుడిలోని శివలింగం భక్తులు కోరుకున్న కోరికలు తీర్చేమహా దేవుడిగా ఆరాధన పూజలు అందుకుంటుంది అదే క్రమంలో నిర్మించిన శ్రీ గోదా సమేత రామానుజ విగ్రహంతో పాటు 12 మంది ఆల్వారాధులు కొలువైన లక్ష్మి వెంకటేశ్వరాలయం ప్రసిద్ధి ఈ ఆలయానికి చెందిన పూజారులే గత దశాబ్దాలుగా ఉప ఆలయమైన మహదేవ శివాలయంలో కూడా పూజలు నిర్వహిస్తారు గత అర్ధ శతాబ్దం క్రితం నుండి కీర్తిశేషులుకుమారం పురుషోత్తమాచారి తాతాచార్యులు వెంకటరమణాచార్యులు పరంపర ప్రస్తుతం మంత్రరాజ్యం శ్రీనివాస ఆచార్యులు అర్చకులుగా కొనసాగుతున్నారు ప్రతి సోమవారం శివాలయంలో అన్నదానం ప్రతి సోమవారం అధిక సంఖ్యలో భక్తులుగోదారి తీరానగల శివాలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకుంటారు వారం వారం భక్తులు వంతులుల వారీగా పోరిన కోరికలు తీర్చుకున్న క్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంతంలో వంటలు చేసి అన్నదానం నిర్వహిస్తారు రానున్న రోజుల్లో శివాలయానికి స్థలాన్ని సేకరించి ధర్మశాల నిర్మాణం చేసి సౌకర్యాలను మెరుగుపరచడానికి గ్రామస్తుల కృషి జరుగుతుందని ఆలయ





అర్చకులు మంత్రరాజ్యం శ్రీనివాసచార్యులు ఇక్కడికి విచ్చేసిన భక్తులు తెలిపారు ముఖ్యంగా వర్షాకాలంలో శివాలయానికి వెళ్లాలంటే వర్షపు నీటి బురదతో రోడ్లన్నీ గుంతలు పడి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందని సంబంధిత ప్రభుత్వ అధికారులు జిల్లా మండల పరిషత్ లేదా గ్రామపంచాయతీ నిధుల ద్వారా రోడ్డు సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు

## శేరిలింగంపల్లిలో ఎమ్మెల్యే పార్టీ మారడంతో బిఆర్ఎస్ లో అలజడి

### మారనున్న రాజకీయ పరిణామాలు

శేరిలింగంపల్లి, జూలై 15 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు మారిపోయాయి. ఈ నేపథ్యంలో నియోజక వర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, పార్టీ కోసం కష్టపడిన ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆదివారం కలిశారు. వీరి సమావేశంలో నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే పార్టీ మారడంతో బీఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ అయిందని చెప్పుకుంటున్న తరుణంలో ఆ పార్టీకి ప్రాణప్రతిష్ఠ చేసి పార్టీని నిలవెట్టిన ఉద్యకారులు, నాయకులు పెద్దఎత్తున రావడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. మొదటి నుండి పార్టీకి అండగా ఉన్నవారిని పట్టించుకోకుండా కొత్త వారిని అందలం ఎక్కించడంతోనే ఈ పరిస్థితి వచ్చినట్లు నాయకులు, ఉద్యమకారులతో మాట్లాడుతున్న..కేటీఆర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. తామంతా పార్టీకి అండగా ఉంటామని, నియోజకవర్గంలో పార్టీ పూర్వవైభవానికి కృషి చేస్తామని కేటీఆర్ కు భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో పార్టీని బాధ్యతగా ముందుకు తీసుకువెళ్లే సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించాలని వారు కోరినట్లు తెలుస్తుంది. కేటీఆర్ ను కలిసిన నియోజకవర్గ ఉద్యమకారులు, నాయకులు బాధ్యతలు అప్పగిస్తే పూర్వవైభవం తెస్తా సాయిబాబానియోజకవర్గంలో మంచి గుర్తింపుతో పాటు పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆది వారం







కేటీఆర్ ను వ్యక్తిగతంగా కలిశారు. ఉద్యమకారులు, కార్యకర్తలు పార్టీ పట్ల ప్రేమ, సానుభూతితో ఉన్నవారిని కాపాడుకోవడంతో పార్టీ బలోపేతా నికి కృషిచేస్తానని ఇందుకోసం తనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించాలని కేటీఆర్ ను తన అభ్యర్థనను తెలియ జేసినట్లు సమాచారం. ఈ విషయంపై కేటీఆర్ వారం పదిరోజులలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నియోజకవర్గంలో ప్రస్తుతం రాజకీయ పరిణామాలపై వాడీవేడీగా చర్చ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో సాయిబాబా తో పాటు శేరిలింగంపల్లి ఉద్యం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా శ్రీనివాస్ శర్మ



(తెలంగాణ) జూలై 15 (తరణం బ్యూరో)కామారెడ్డి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా పి,శ్రీనివాస్ శర్మను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సదాశివ్ నగర్ మండలంలోని మల్లన్న గుట్ట వద్ద ఉన్న కళ్యాణమండపంలో కామారెడ్డి జిల్లా బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తా అని పేర్కొన్నారు

## మంత్రి పొన్నంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదు

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై ఆగ్రహం..

### పులి అమృత్ గౌడ్

శేరిలింగంపల్లి, జూలై 15 (తరణం ప్రతినిధి):మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాధార మైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హుజు రాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై శేరిలింగంపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఫిలిం మేకర్, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ అఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ పులి అమృత్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. వంద కోట్ల అవినీతి చేసారని కౌశిక్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో సోమవారం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలకు పైగా విద్యార్ధి దశ నుంచి ఇప్పటివరకు ఎలాంటి మచ్చ లేకుండా ఎదిగిన బడుగు బలహీన వర్గాల నాయకుడైన పొన్నం ప్రభాకర్ పై నోటికి వచ్చినట్లు మాట్లాడితే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో అప్పటి ఎంపీ గా వున్న పొన్నం ప్రభాకర్ చేసిన కృషి, పోరాట పటిమ అందరికి తెలిసిందేనని ఉత్తమ పార్ల



మెంటేరియన్ అయినటువంటి జైపాల రెడ్డి కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పొన్నం ప్రభాకర్ పాత్ర, ఆయన చేసిన కృషిని పొగిడిన విషయం రాష్ట్ర ప్రజలందరికి తెలుసని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ కారులపై రాళ్లు విసిరిన కౌశిక్ రెడ్డికి పొన్నం ప్రభాకర్ పేరు ఎత్తే అర్హత కూడా లేదని అన్నారు. తనకు ఓట్లు వేయకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని ఓటర్లను సైకలాజికల్ బ్లాక్మెయిల్ చేసి అనైతికంగా గెలిచిన కౌశిక్ రెడ్డి నీతి, నిజాయితీతో ప్రజల పక్షాన పోరాటాలు చేసి ఎదిగిన ప్రజానాయకుడు పొన్నం ప్రభాకర్ పై నిరాధారమైన విమర్శలు, ఆరోపణలు చేస్తే సహించేది లేదని పులి అమృత్ గౌడ్ హెచ్చరించారు.

## భాస్కర్ చారి ఆధ్వర్యంలో జరిగిన సాయిబాబా పూజలో పాల్గొన్న..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, జూలై 15 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని టైలర్స్ కాలనీ వాసి భాస్కర్ చారి, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సాయిబాబా పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు..మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవ చింతనను అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలరాజు, స్వాములు, కార్యక్రమ నిర్వహకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ వారోత్సవాల పోస్టర్ ను విడుదల చేసిన చందానగర్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ

శేరిలింగంపల్లి, జూలై 15 (తరణం ప్రతినిధి):చందనగర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాల పోస్టర్ ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ సర్కిల్ కార్యాలయంలో విడుదలచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జీవులమనుగడకు పర్యావరణ పరి రక్షణ ఒక్కటే మార్గమనిఅన్నారు. భూమి వాతావరణా న్ని మెరుగు పరిచే మార్గాలను ప్రోత్సహించాల్సిన అవసర మున్నదని అన్నారు. సమాజములో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని వంశీకృష్ణ సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ పులి అమృత్ గౌడ్ మాట్లాడుతూ..మానవునికి ఈ ప్రకృతికి విడదీయరాని అను బంధం ఉన్నదని పర్యావరణ పరిరక్షణకు అవసరమైన తమవంతు కృషి చేస్తూ, సుస్థిర అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఉద్దేశం తో ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పిస్తు న్నామని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రేటర్ హైదరాబా ద్ సంక్షేమ మండలి



ప్రతి నిధులు పి.అశోక్ గౌడ్, షేక్ బాజీ, పరమేశ్వర్, తదితరులు పాల్గన్నారు.

## బయోడైవర్సిటీ ఫ్లయ్ ఓవర్ పై యాక్సిడెంట్.

### .చిరు వ్యాపారి మృతి

శేరిలింగంపల్లి, జూలై 15 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని బయోడైవర్సిటీ ఫ్లైఓవర్ వద్ద సోమవారం ఉదయం హిట్ అండ్ రన్ ఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు..టీవీఎస్ ఎక్సెల్పై పై వెళ్లుచున్న టిఫిన్ అమ్మే చిరువ్యాపారి సుబ్బారావు (38) ఫ్లైఓవర్ నుంచి వెళుతుండగా వేగంగా వచ్చిన ఓ గుర్తుతెలియని వాహనం అతడిని ఢీకొట్టి వెళ్లిపోయింది. ప్రమాదంలో చిరు వ్యాపారి ఎగిరి ఫ్లైఓవర్ నుంచి కింద పడి, తల పగిలి చనిపోయాడు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## వైభవోపేతంగా నిర్వహించిన గచ్చిబౌలి ఇస్కాన్ భక్తిసెంటర్ శ్రీ జగన్నాథ రథయాత్రలోపాల్గొన్న..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్







శేరిలింగంపల్లి, జూలై 15 (తరణం ప్రతినిధి):లింగంపల్లి డివిజన్, మసీద్ బండ భక్తిసెంటర్ వద్ద నుండి కొండాపూర్ గౌతమి ఎంక్లేవ్ కాలనీ వరకు గచ్చిబౌలి భక్తిసెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజాలో పాల్గొని రథయాత్ర ను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ఆహ్వానించిన గచ్చిబౌలి భక్తిసెంటర్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆ జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరు ఆయు రారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయి డ్రగ్స్ కు బానిస కారాదు
## విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ సైదారావు



ఖానాపూర్ జులై 15(తరణం బ్యూరో ) యువత గంజాయి డ్రగ్స్ కు బానిస కాకుండా ఉండాలని ఖానాపూర్ సిఐ సైదారావు అన్నారు ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన విద్యార్థుల అవగాహన సదస్సునిర్వహించారు పాల్గొని మత్తు పదార్థాలు ట్రాఫిక్ రూల్స్ పట్ల వివరించారు సైబర్ నేరాలు సైతం ఎక్కువైన తరుణంలో మోసపోకుండా తమను సంప్రదించాలని సిఐ సైదారావు అన్నారు స్థానిక ఎస్సై లింబాద్రి తోపాటు అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

## గురు శిష్యుల కలయిక అపురూపం

### 30 సంవత్సరాల పూర్వ విద్యార్థుల వేదికలో కల్వకుంట్ల నారాయణ పూర్వపు గురువు



ఖానాపూర్ జులై 15(తరణం బ్యూరో ) గురు శిష్యుల కలయిక అపురూపమని ఖానాపూర్ మండలం మస్కాపూర్ జెడ్ పి ఎస్ ఎస్ పూర్వపు విద్యార్థులు నిరూపించారని విశ్రాంత ఉపాధ్యాయులు అప్పటి గురువు కల్వకుంట్ల నారాయణ అన్నారు 1994 95 మస్కాపూర్ హైస్కూల్ మొట్టమొదటి పదవ తరగతి బ్యాచ్ 30 సంవత్సరాల తర్వాత తోటి క్లాస్మేట్లను కలుపుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అప్పటి బ్యాచ్ 40 మంది పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆకట్టుకుంది ఈ సందర్భంగా అప్పటి గురువులను తోటి విద్యార్థులను ఏకం చేసి ఒకే వేదికపై కలపడం సంతోషకరమని గురువులు నారాయణ అభినందించారు గతంలోని పూర్వ విద్యార్థుల కలయికల్ని ప్రస్తుత విద్యార్థులు కూడా అలవర్చుకుంటే గురుశిశ్య సంబంధం మరింత దగ్గరవుతుందని అన్నారు విద్యా దశలో అలవర్చుకున్న క్రమశిక్షణ జీవితకాలంలో అభివృద్ధికి సహకరిస్తుందని ఇ0దుకు ఉదాహరణ ఈ %మంది విద్యార్థుల్లో వివిధ పదవుల్లో ఉన్న ఉన్నవే సాక్షాదారాలన్నారు మస్కాపూర్ పుర విద్యార్థుల బృందం గురువులైన కల్వకుంట్ల నారాయణ కారింగుల వెంకటేశ్వర్లు పి నరసయ్య వకుళ భరణం కృష్ణమూర్తి అంబటి గంగన్న రజాక్ బేగ్ తదితర ఉపాధ్యాయులను ఒకే చోట చేర్చి పూర్వ విద్యార్థుల గత జ్ఞాపకాలను చర్చించుకొని గురువులకు ఘనంగా సన్మానించారు

# చెడు వ్యసనాలు ట్రాఫిక్ రూల్స్ పట్లపోలీస్ కళాజాత ద్వారా వినూత్న ప్రచారం

### నిర్మల్ పోలీస్ మీ పోలీస్
### జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల





నిర్మల్ జులై 15(తరణం బ్యూరో )నిర్మల్ పోలీస్ ..మీ పోలీస్..అనే వినూత్న కార్యక్రమాన్ని చెడు వ్యసనాలు పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ డాక్టర్ డాక్టర్ జానకి షర్మిల తొలి కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు మొదట నిర్మల్ పట్టణం లోని దీక్ష జూనియర్ కాలేజీ లో ఎస్పి ఆదేశాలతో పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. కళాజాత బృందం గంజాయి మత్తు పదార్థం తీసుకోవటం వల్ల వచ్చే అనర్థాలను తాగి బండి నడపటం వల్ల కుటుంబాలు ఎలా నష్టపోతాయో ప్రదర్శనలో చూపించారు యువతకు ప్రజలకు మీ రక్షణ, భద్రత గురించి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ చట్టపరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పోలీస్ మీకోసం ఉంటుందనే నమ్మకం, భరోసా కల్పిస్తూ, అసాంఘిక శక్తులను కట్టడి చేయడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రజలతో మమేకమైతు సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ఎస్పి రూపొందించడం జరిగిందని తెలిపారు యువత గంజాయి నిషేధిత గుట్కా వాడద్దని విక్రయించే వారి వివరాలు ఇవ్వాలని కోరారు. నిషేధిత వస్తువులు వాడటం.చట్టరీత్య నేరం అని వాటి యొక్క దుష్ఫలితాలు గురుంచి ఇన్స్పెక్టర్ పాత కేసు ల గురుంచి చెప్పటం జరిగింది.ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల యువతను ఉద్దేశిస్తూ గంజాయి, మద్యం, పేకాట ఇతర అసాంఘిక కార్యక్రమాల జోలికి పోయి యువత తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి రవాణా, గుడుంబా, ఇతర చట్ట వ్యతిరేక చర్యలకు అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత అసాంఘిక కార్యకలాపాలపైపు పెడదారి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ కి సమాచారం సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు ఈ కార్యక్రమం లో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ , అర్ ఎస్ఐ రవి కుమార్ , మరియు జిల్లా షి టీం సిబ్బంది, జిల్లా కళాబృంధం పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

### అభిలాష అభినవ్



నిర్మల్ జులై 15 (తరణం బ్యూరో )ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని నిర్మల్ జిల్లాకలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్య, వ్యవసాయ%శీ%, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, అలాగే సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించాలని అన్నారు. వసతి గృహ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాల రిపోర్టులను సమర్పించాలని ఆదేశించారు. వర్షాకాల నేపథ్యంలో ప్రతి హాస్టల్లో వైద్య శిబిరాలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు చికిత్సలు చేసి, అవసరమైన మందులను అందజేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ధనరాజ్ కు సూచించారు. వసతి గృహాలలో జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక విశ్రాంతి హాలును ఏర్పాటు చేయాలని, మెనూ ప్రకారం అందించే టిఫిన్, భోజనం, స్నాక్స్ తదితర వివరాలను ప్రదర్శించాలని సూచించారు. విద్యుత్, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ఫాన్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు.ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డి ఆర్ ఓ భుజంగ్ రావ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలలో కలుషితమైన ఆహారం

### గూడూరులో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన
### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయులు








నెల్లూరు జులై 15(తరణం బ్యూరో )గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాయుడుపేట గురుకుల పాఠశాల విద్యార్థులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీర ఆంజనేయులు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్,ఎమ్మెల్యేలు నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్ పరామర్శించారు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి డాక్టర్లను ఆదేశించారు. నాయుడుపేట గురుకుల పాఠశాలలో కలుషితమైన ఆహారం తిని విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు 30 మంది విద్యార్థులను గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకువచ్చి వైద్య సేవలు అందిస్తున్నారు. విద్యార్థులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయులు,తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పరామర్శించారు.జరిగిన సంఘటనను విద్యార్థుల నుండి మంత్రి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలపై డాక్టర్లతో చర్చించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మంత్రి వీరాంజనేయులు మాట్లాడుతూ....నాయుడుపేట గురుకుల పాఠశాలలో కలుషితమైన ఆహారం తీసుకోవడంతో విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని సంఘటన తెలిసిన వెంటనే వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఈ సంఘటనకు సంబంధించి జాయింట్ కలెక్టర్ తో కమిటీ వేస్తున్నామని విచారణ జరిపించి నివేదిక ఆధారంగా దీనికి కారణమైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వసతి గృహాల్లో మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తామని ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. అస్వస్థతకు గురైన విద్యార్థులను నాయుడుపేట, సూళ్లూరుపేట గూడూరు మరియు నెల్లూరులో చికిత్స అందిస్తున్నామని పాఠశాలలో కొన్ని సమస్యలు గుర్తించామని వాటిని త్వరలో పరిష్కరిస్తామని పిల్లల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు ఇటీవల పలు గురుకుల పాఠశాలలో అనేక సంఘటనలు జరిగాయని విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# తల్లికి వందనం' పథకం. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం దగా.

### జగన్ పై అక్రమ కేసు నమోదు దుర్మార్గం.
### మాజీ ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి




కమలాపురం, జులై 15(తరణం విలేఖరి)ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా, ప్రతి ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇస్తామని ఎన్నికల ముందు ఆర్భాటంగా, అట్టహాసంగా ప్రచారం చేసిన టీడీపీ కూటమి, అధికారంలోకి వచ్చాక, పథకం అమలులో మరోసారి దగా చేస్తోంది ఉందని మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు సోమవారము తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.ఎన్నికల ముందు తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు దాని మూసే ఎత్తకపోవడం ఓట్లు వేసి గెలిపించిన తల్లులన పచ్చిగా మోసం చేస్తోందన్నారు.అది తల్లికి వందనం కాదు.. పిల్లలు, తల్లులకు పంగనామం అన్నట్లుగా వ్యవహరిస్తూ టీడీపీకూటమిప్రభుత్వంప్రజలందరినీ వంచనకు గురి చేస్తోందని తెలిపారు మా ప్రభుత్వం రాగానే.. ఇలా అందరికీ రూ.15 వేల చొప్పున ఎందరు పిల్లలు ఉంటే, అంత మందికి కలిపి మొత్తం.. రూ.45 వేలు, రూ.60 వేలు, రూ.75 వేలు ఇస్తామంటూ.. చంద్రబాబు మొదలు.. పార్టీ నాయకులు, కూటమిలో ఉన్న జనసేన అధినేత పవన్కళ్యాణ్ సైతం తల్లికి వందనం పథకంపై ఆర్భాటంటా ప్రచారం చేశారు. టీడీపీ గొప్పగా చెప్పుకున్న 'సూపర్ సిక్స్'లో కూడా పథకాన్ని చూపారు. కానీ ఇప్పుడు ఆ సూపర్ సిక్స్నే ప్రస్తావించడం లేదు అన్నారు. తల్లికి వందనం అమలుపై ఇటీవల జీఓ:29 జారీ చేసిన ప్రభుత్వం, అందులో ప్రతి పిల్లాడికి అని కాకుండా, ప్రతి తల్లికి రూ.15 వేలు ఇస్తామంటూ ప్రకటించింది.దీన్ని ప్రస్తావిస్తూ.. అసలు పథకాన్ని ఎలా అమలు చేయాలనుకుంటున్నారో సమాధానం చెప్పాలని వైయస్సార్సీపీ ఎన్నిసార్లు ప్రశ్నించినా, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదన్నారు. ఎవరూ నోరు మెదపడం లేదు.మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై అక్రమ కేసు పెట్టడం ధర్మం అన్నారుసాక్షాత్తూ సుప్రీంకోర్టు తప్పు పట్టినా, అప్పటి ఎంపీ రఘురామ ఫిర్యాదులో వాస్తవం లేదని తేల్చి చెప్పినా, ఆ కేసు అప్పుడే కొట్టివేసినా.. మళ్లీ ఈ ప్రభుత్వం నిస్సిగ్గుగా, మూడేళ్ల తర్వాత సీనియర్ ఐపీఎస్లతో పాటు, జగన్పైనా, డాక్టర్పైనా కేసు నమోదు చేసింది.ఎవరి సంతోషం కోసవెవరిని ఇబ్బంది పెట్టడం కోసమో.. అన్నట్లుగా మూడేళ్ల తర్వాత కేసు నమోదు చేశారు. కేవలం దురుద్దేశం, రాజకీయ కక్షతోనే కేసు నమోదు చేశారు.%–% అలా రాష్ట్రంలో పోలీసులు ఓ కొత్త సంప్రదాయానికి తెర తీశారు. ఇది ఏ మాత్రం సమంజసం కాదు. భవిష్యత్తులో అది వారికే ఇబ్బందిగా మారుతుందన్నది పిటిషన్ను సుప్రీంకోర్టు తోసి పుచ్చినా, మూడేళ్ల తర్వాత మళ్లీ రఘురామ ఫిర్యాదు చేస్తే, అందులో ప్రస్తావించిన వారందరిపైనా ఇప్పుడు కేసు నమోదు చేయడం ఎంత సబాబు అన్నారుఅసలు ఈ కేసులో జగన్ ఎలా ముద్దాయి అవుతారు. ఇంతకన్నా తప్పుడు కేసు మరొకటి ఉండదన్నారు.

# ఖరీఫ్ లో వేరుశనగ, టమోటా పంటల సాగులో చేపట్టవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన.





మదనపల్లి జులై 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం వేంపల్లి మరియు చీకిలబైలు రైతుసేవా కేంద్రాల పరిధిలో మదనపల్లి మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ మరియు ఉద్యాన అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా పర్యటించి రైతులకు ఖరీఫ్ లో వేరుశనగ, టమోటా పంటల సాగులో చేపట్ట వలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. సోమవారం జరిగిన కార్యక్రమం లో విత్తనశుద్ధి చేసిన తర్వాతే పంటలు విట్టుకోవాలని, రైతులు తమ పొలాల్లో మట్టి పరీక్షలు చేయించుకుని అందులో వచ్చిన ఫలితాల ప్రకారం ఎరువులు వినియోగించాలని అలాగే జీవన ఎరువులు వాడకం చేపట్టాలని వ్యవ సాయ అధికారి నాగ ప్రసాద్ తెలిపారు. సూక్ష్మ నీటిపారుదల, టమోటా సాగు, పల్లపు తోటల్లో తీసుకోవలసిన జాగ్రతలు గురించి ఉద్యాన అధికారి రైతుల తో సమావేశంలో చర్చించి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, మరియు వేంపల్లి ఉద్యాన సహాయకురాలు కుసుమ , చీకిలబైలు వ్యవసాయ సహాయకులు తేజ లు పాల్గొన్నారు.

# టక్కోలి సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం పోటోలు ఏర్పాటు



సిద్ధవటం జూలై 15(తరణం విలేఖరి) టక్కోలి సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలను ఏర్పాటు చేసినట్లు టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నాగముని రెడ్డి తెలిపారు. అంతేకాకుండా ప్రతి సచివాలయం నందు వారి చిత్రపటాలను ఉంచాలని రాజంపేట ఇంచార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరినీ కోరారు ఈ కార్యక్రమంలో టక్కోలి పంచాయతీ కార్యదర్శి శివయ్య,టీడీపీ నాయకులు చిన్నపరెడ్డి,ధర్మసేనా రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

# ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించని కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

### -రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్



ప్రొద్దుటూరు జులై 15( తరణం ప్రతినిధి) ప్రొద్దుటూరు పట్టణంలోని డిప్యూటీ డిఈఓ ఆఫీస్ నందు డిప్యూటీ డీఈవో కృష్ణప్ప కి ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించని కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి అని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్మెంట్లలో షాపింగ్ కాంప్లెక్స్ లలో రేకుల షెడ్లల్లో ఇరుకు గొందులలో పార్కింగ్ ప్లేస్, ప్లే గ్రౌండ్ లేకుండా నడుపుతూ విద్యార్థులకు ఓన్లీ చదువే ముఖ్యంగా చేసుకొని ఐఐటి ఒలంపియాడ్ కరికులం ఇలా రకరకాల పేర్లతో విద్యార్థులను ఉదయం 8 నుంచి సాయంకాలం ఆరు గంటల వరకు గదులకు పరిమితం చేస్తూ విద్యార్థుల మానసికతను అర్థం చేసుకోకుండా ఒత్తిడికి గురి చేస్తూ వారి మానసిక ఆనందం కోసం విద్యార్థులకు ఎటువంటి గేమ్స్ గాని వ్యాయామాలు కానీ చేయిపించకుండా విద్యార్థులను ఫిజికల్ గా దెబ్బతిస్తున్నారని అన్నారు .ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా హాట్ స్ట్రోక్ ఫిట్స్ రకరకాల సమస్యలతో స్కూల్స్ లోనే చనిపోయిన రోజులు కూడా ఉన్నాయని వారు తెలియజేశారు, ఒక ప్రక్క వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతిరోజు ఒక గంట పాటు వ్యాయామం ఐదు సంవత్సరముల వయసు నుండి చేయాలని చెబుతున్నా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు వాటిని పరిగణలోకి తీసుకోకుండా విద్యార్థులను అనారోగ్యాలకు గురి చేస్తున్నారని వారు విమర్శించారు. గ్రౌండ్ లేని స్కూల్స్ ను ఏర్పాటు చేసుకొని విద్యార్థుల మానసిక ఆనందం కల్పించడంలో వారిని ఆరోగ్య వంతులుగా తీర్చి దిద్దడం లో విఫలమయ్యారని వారు విమర్శించారు, తక్షణమే విద్యాశాఖ అధికారులు వీటన్నిటినీ పరిగణలోకి తీసుకుని ప్రతి ఒక్క పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ వుండే టట్లు చర్యలు తీసుకొని విద్యార్థులను ఆరోగ్య వంతులుగా తీర్చి దిద్దాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ ఎస్ ఓ నాయకులు లింగామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలు ప్రజలకు సేవలు అందించడం లో మమేకం కావాలి.

### ప్రజా సంక్షేమం కోసం సచివాలయాలు సేవలు అందిస్తాయి.
### అవినీతి కి దూరంగా ఉండాలి.
### విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు కోళ్ళ బైలు - 2 సచివాలయం ప్రారంభిస్తూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా.



మదనపల్లి జులై 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సచివాలయాలు ప్రజలకు సేవలు అందించడం లో మమేకం కావాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు. సోమవారం స్థానిక కోళ్ళ బైలు పంచాయతీ లో ఎన్ టి ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు కోళ్ళ బైలు - 2 సచివాలయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రారంబించారు. స్థానిక శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరు కాగా శ్రీనివాసులు నాయుడు తో పాటు బొమ్మి శెట్టి పురుషోత్తం, రెడ్డి రామన్, మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయం మరియు విలేజ్ హెల్త్ క్లినిక్ లు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆదేశించారు. అంతే కాకుండా అవినీతి రహితంగా, పారదర్శకంగా సేవలను అందిస్తూ ప్రజలకు మరింత దగ్గర కావాలన్నారు. గత ప్రభుత్వం సచివాలయాలను కేవలం ప్రభుత్వ భూములు కబ్జా చేయడం కోసం వాటి వివరాలు రాబట్టు కోవడానికి పరిమితం అయ్యాయిని ఆరోపించారు. ఇక్కడ అందు బాటులో వున్న సిబ్బంది మొత్తం కార్యాలయ ప్రాంగణం మొత్తం 150 మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రాంమూర్తి నాయుడు, యర్రబల్లి వెంకట రమణ రెడ్డి,రామ కృష్ణ, చలపతి, మల్లి కార్జున నాయుడు, రమేష్, చంద్ర మోహన్ తో పాటు నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదు

### జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



అన్నమయ్య జూలై 15( తరణంబ్యూరో ): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలి. అర్జీలపై క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలి. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.లి లి ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని...సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం కోడి వాండ్ల పల్లెకు చెందిన చిన్న రెడ్డమ్మ.... తనకు గతంలో వితంతు పింఛను వచ్చేదని... అనారోగ్యం కారణంగా చికిత్స కొరకు హైదరాబాద్ కి వెళ్లడం వల్ల నా పెన్షన్ నిలిపివేశారు. ప్రస్తుతం నాకు వితంతు పింఛన్ ను పునరుద్ధరించాలని జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.మదనపల్లి మండలం వేంపల్లి గ్రామం కోళ్లవారిపల్లె దళితవాడకు చెందిన ఎలుట్ల యశోదమ్మ.... నేను నా భర్త కూలి నాలి చేసుకుని జీవనం గడిపే వారము. అనుకోకుండా రోడ్డు ప్రమాదంలో నా భర్త మృతి చెందాడు. నాకు ఎలాంటి జీవనాధారం లేదు. ఏదైనా ఆర్థిక సహాయం మంజూరు చేసి ఆదుకోవాలని జాయింట్ కలెక్టర్ గారికి అర్జీ సమర్పించారు.రాయచోటి మండలం వడ్ల చెరువు పోస్టు దిగువ మాదిగ పల్లెకు చెందిన బుసపోగుల సుచిత్ర.... నిరుపేదలైన తమకు నివసించడానికి ఇంటి స్థలం మరియు ఇంటిని మంజూరు చేయవలసిందిగా జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్మగ్లర్లు ఏ పార్టీలో ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి

### పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట. జూలై 15 (తరణం ప్రతినిధి)ఎర్రచందనం స్మగ్లర్లు ఏ పార్టీలో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నూతనంగా అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. సోమవారం రాజంపేట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా ఎర్రచందనం అక్రమ రవాణా జరిగిందని, గత ఐదేళ్లలో జరిగిన దోపిడీల పై సిఐడి ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో ఎక్కడ లభించని ఎర్రచందనం కేవలం ఆంధ్రప్రదేశ్ శేషాచల అడవుల్లో మాత్రమే లభిస్తుందని, బహిరంగ మార్కెట్లో దాని విలువ కిలో వెయ్యి నుండి రూ 5 వేలు వరకు పలుకుతుండడంతో కొద్దిమంది బడా నాయకులు, అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారులు వారితో చేతులు కలపడంతో ఈ అక్రమ వ్యాపారం అధేచ్ఛగా సాగుతుందని ఆరోపించారు. గత ఐదేళ్లలో 8 టన్నుల అక్రమ రవాణా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా ఎన్నికల ఫలితాలు వెలువడే లోపే రాజంపేట నియోజకవర్గంలోని బడా నేత కొన్ని లారీల ఎర్రచందనాన్ని అక్రమంగా తరలించి దర్జాగా కోట్ల రూపాయల సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. భారీగా డంపు చేసిన దుంగలను తరలించేందుకు కూటమి ప్రభుత్వంలో చలామణి అవుతున్న ఓ బడా స్మగులర్ వైసీపీ హయాంలోని పాత స్మగ్లర్ తో చేతులు కలిపి సంపదను తరలించడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ సంపద అయిన ఎర్రచందనం పరిరక్షించాలని, అటవీ ప్రాంతానికి దగ్గరగా నివసిస్తున్న గ్రామ ప్రజలకు ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, వారిద్వారా స్మగ్లర్ల వివరాలు సేకరించి జాతీయ సంపదను రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, రమణ, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.సూర్యచంద్ర, మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, బిజెపి నాయకులు పి.శ్రీనివాసులు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# డా.బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి కి యూకే పేటెంట్ మంజూరు

### - ప్రభుత్వ పురుషుల కళాశాలలో భౌతిక శాస్త్ర రీడర్ గా డా.బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి




కడప చిన్న చౌక్ జూలై 15( తరణం విలేకరి) డివైస్ ఫర్ కంట్రోల్లింగ్ ద స్టెమ్ బోరర్ ఇన్సెక్ట్ ఇన్ క్రాప్ మేనేజ్మెంట్" అనే అంశం మీద వ్యాసంను పేటెంట్ హక్కుల కోసం 03.07.2024 వ తేదీన ధరఖాస్తు చేసుకోగా 10.07.2024 వ తేదీన కొంట్రోల్లర్ జనరల్ ఆఫ్ పేటెంట్స్, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఆఫీసు, యునైటెడ్ కింగ్ డమ్(యూకే) దేశం వారు పేటెంట్ సర్టిఫికేట్ ను మంజూరు చేశారని కళాశాల ప్రధానాచార్యులు డా. జి. రవీంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా డా.బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, తనతో పాటు ప్రొఫెసర్ సంజయ్ ధోబ్లే , నాగపూర్ యునివర్సిటి మరియు పరిశోధక బృందం కలసి క్రింది అంశం మీద తమ పరిశోధనలు గావించమని తెలిపారు. " ఎల్ ఈ డి మరియు ముఖ్యమైన నూనెలను ఉపయోగించి కీటకాలను రెండు విధాలుగా ఆకర్షించడానికి వినూత్న పరికరాన్ని మొదటిసారిగా అభివృద్ధి చేయడం. కీటకాలను సామూహికంగా పట్టుకోవడానికి ఏగ్లెమార్మెలోస్ పల్ప్ మరియు వాటర్ కొల్లాయిడ్ ఉపయోగించబడుతుంది. పరికరం సోలార్ ప్యానెల్లను ఉపయోగించడం ద్వారా లేదా బ్యాటరీని ఉపయోగించడం ద్వారా తక్కువ వోల్టేజ్తో పనిచేస్తుంది. ఈ పరికరం సహాయంతో, పంట పొలంలో కాండం తొలిచే పురుగుల వల్ల కలిగే నష్టాన్ని నియంత్రించి నివారించవచ్చును. కాండం తొలిచే పురుగు కాకుండా ఇతర కీటకాలు కూడా సామూహికంగా చిక్కుకుపోతాయి. ఈ కొత్త వినూత్న పరికరం తక్కువ ఖర్చుతో కూడుకున్నది మరియు పర్యావరణ అనుకూలమైనది". ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డా. జి. రవీంద్రనాథ్ , అధ్యాపక బృందం , ఆద్యాపకేతర బృందం ఆనందం వ్యక్తం చేసి డా. సుధాకర్ రెడ్డి అభినందించారు.

# వేగవంతంగా అర్జీదారుల సమస్యలను పరిష్కరించండి

### -జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్



కడప, జులై, 15 (తరణం బ్యూరో )జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ తో పాటు డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్ ,..లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్



బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ౹ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.. కడప మారుతినగర్ కు చెందిన జ్యోతి సుబ్బారాయుడు సిద్ధవటం మండలం పొన్నావోలు గ్రామ పరిధిలో 50 సెంట్ల భూమిని ఆన్లైన్ చేయాలని.. కోరుతూ.. అర్జీ సమర్పించారు. పోరుమామిళ్ల మండలం గానుగపెంటకు చెందిన సి. వెంకటేష్ తనకు కంటి చూపు పూర్తిగా లేదని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి సదరం క్యాంపు నందు కంటి పరీక్షలు చేయుటకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ వారికి విన్నవించారు. సిద్ధవటం మండలం కడపాయ పల్లె కు చెందిన బి. అచ్చమ్మ తన అధీనంలో ఉన్న భూమిని తన తన పేరు పై ఆన్లైన్ చేయించాలని.. జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి అర్జీ ద్వారా విన్నవించారు.చెన్నూరు మండలం ఆలూరు సిద్దమ్మ తన భర్త ఆలూరు సంజీవరాయుడు జీవనోపాధి కి కువైట్ కు వెళ్లి అక్కడ మరణించారని, నష్టపరిహారం అందించుటలో ఆలస్యం అవుతోందని త్వరగా ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు అని అన్నారు.

# చందన అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీనృసింహస్వామి



రాజంపేట.జూలై 15 (తరణం ప్రతినిధి) స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా సోమవారం రాజంపేట మండల పరిధిలోని భువనగిరి పల్లి కొండపై వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి చందన అలంకారంలో అత్యంత వైభవంగా దర్శనమిచ్చారు. భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

# హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరం

కడప, జూలై 15 (తరణం ప్రతినిధి )గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి– జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి సెక్రటరీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి – కె ప్రత్యూషకుమారి సూచనల మేరకు సూచనల మేరకు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు కడప ఆర్టీసీ బస్టాండ్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి – సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి, హెల్మెట్ ను నిర్లక్ష్యం చేయకండి మీకోసం మరియు మీకోసం నిరీక్షిస్తున్న వారికోసం, ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, వాహనదారుడు తమ ప్రాణాలనే కాకుండా కుటుంబ సంక్షేమాన్ని గుర్తించుకోవాలి అని అన్నారు. వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ధరించడం ద్విచక్ర వాహనదారులకు క్షేమమని తెలిపారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనం అతివేగంగా నడపడం హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రమాదాలు జరిగి మరణించడం జరుగుతున్నదని తెలిపారు, కుటుంబ యజమాని యువత మరి ముఖ్యంగా విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి తీరని నష్టం జరుగుతున్నదని దీనిని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రయాణం కొనసాగించాలని అతివేగం ప్రాణానికి ముప్పు అని గ్రహించి గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు, రూల్ 167 ప్రకారం రోడ్డు భద్రతకు సంబంధించి ఎలక్ట్రానిక్ పరికరాలైన స్పీడ్ కెమెరా, క్లోజ్డ్ సర్క్యూట్, టెలివిజన్ కెమెరా, స్పీడ్ గన్, బాడీ వేరిబుల్ కెమెరా,



తదితర టెక్నాలజీ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతకు వాడుతున్నట్లు తెలిపారు, హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరము, మనల్ని మన కుటుంబాన్ని రక్షించుకోవాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి, మనము హెల్మెట్ వాడి నలుగురికి ఆదర్శంగా ఉండాలి, ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్లు, ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు, ప్రజలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి




కడప, జూలై 15 (తరణం ప్రతినిధి )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయసేవాధికాం సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి– జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి సెక్రటరీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి – కె ప్రత్యూషకుమారి సూచనల మేరకు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ మొదలగు అంశాల అవగాహన కొరకు రోడ్ షో/ర్యాలీట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి ఎర్రముక్కపల్లి సర్కిల్ వరకు, ఎర్రముక్కపల్లి సర్కిల్ నుండి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ జరిపారు.ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి మరియు వారి సిబ్బంది, పార లీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఐ అండ్ పి.ఆర్. డైరెక్టర్ హిమాంశు శుక్లాను కలిసిన ఫెడరేషన్ నాయకులు

కడప జూలై 15 (తరణంవిలేకరి)ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హిమాన్షు శుక్లాను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు ఈరోజు ఉదయం 12 గంటలకు ఐ పి.ఆర్ కార్యాలయంలో గల ఆయన ఛాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించి వివిధ సమస్యల్ని డైరెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వివిధ రకాల నిబంధనలను సడలించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డుల్ని ఇన్ టైం లో రెన్యువల్ చేయాలని, చిన్న పత్రికల విషయంలో జియస్టీ మినహాయింపు యివ్వాలని, జర్నలిస్టులకు పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవాలని, అక్రెడిటేషన్ కమిటీలో ఫెడరేషన్ కు అవకాశం కల్పించాలని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలు కేటాయించాలని, అర్హులై వుండి దరఖాస్తు చేసుకోని జర్నలిస్టులకు కూడా ఇళ్ళస్థలాల కేటాయింపు విషయం పునరాలోచించాలని, జర్నలిస్టులకు ప్రతి యేటా ఇచ్చే అవార్డుల్ని ప్రకటించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, అధ్యక్షులు ఎస్. వెంకట్రావు స్పష్టంగా డైరెక్టర్ హిమాన్షు శుక్లాకు వివరించారు. డైరెక్టర్ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(ఏపీబీజేఏ) రాష్ట్ర కన్వీనర్ వి.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు



కలిమిశ్రీ, కార్యదర్శి ఎం.బి. నాధన్, ఏపీడబ్ల్యుజేఎఫ్ వెస్ట్ కమిటీ కార్యదర్శి ఉదయ ఫణికుమార్, ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు అబ్దుల్ హలీమ్, సురేష్ బాబు కుర్రా, పటౌడి, కొండబాబు, ఆనంద్, బాషా తదితరులుపాల్గొన్నారు

# గురుపూర్ణిమకు వినోద్ కుమార్ గౌడ్ కు ఆహ్వానం



కడప జూలై 15 (తరణం విలేకరి) గురుపూర్ణిమ ఉత్సవాలకు హాజరు కావాలని హైదరాబాద్ లో ని ఎన్. ఐ. డి. సి. ఓ .ఎఫ్. నేషనల్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ గౌడ్ ని కలిసి అగనంపూడి సాయి బాబా మందిరంలో జరుగుచున్న ఈ నెల 21 వ తారీఖు న జరుగుచున్న గురుపౌర్ణమి మహోత్సవం నకు,కమిటీ ప్రతినిధులు ధర్మాల వ్యాసశర్మ, వీసం నాగేశ్వరరావు ఆహ్వానించడం జరిగింది.తనని పిలవడం బాబా వారు కృప నాకు ఉందని తప్పక వస్తానని వినోదకుమార్ గౌడ్ చెప్పారు ఆహ్వానం పంపిన అధ్యక్షుడు కొయ్య వెంకటరమణారెడ్డి కి కూడ కృతజ్ఞతలు తెలియజేశారు

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.